కూలీ.. ఆటోలో కుక్కి..

నగరంలోని పలువురు కూలీలు రోజువారి పనులకు చుట్టుపక్కల ప్రాంతాలకు వెళుతుంటారు. వీరిని ఆటోల్లో తీసుకెళ్లి తిరిగి తీసుకొస్తుంటారు. చిన్న వాహనాల్లో పెద్దసంఖ్యలో కూలీలను ఎక్కిస్తున్నారు. వీరు ఇరుకుగా.. భయంగా ప్రయాణిస్తున్నారు. మంగళవారం రాత్రి ముత్తుకూరు సెంటర్‌లో కనిపించిన కూలీల ఆటో ఇది. -ఈనాడు, నెల్లూరు

సాంస్కృతిక సంబరం

సీపీఎం 27వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా మంగళవారం నగరంలోని ముత్తుకూరు గేట్ సెంటర్‌లో సంపూర్ణ సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీపీఎం కార్యకర్తలు, కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. డప్పు వాయిద్యాలతో నృత్యం చేశారు. ప్రకాశం జిల్లా మైనింగ్‌పారు కళాకారుల కోలాటం ఆకట్టుకుంది. మాజీ ఎమ్మెల్సీ విరిపు బాల సుబ్రహ్మణ్యం, బద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి పాల్గొన్నారు. - స్టూన్‌టుడే, నెల్లూరు(విద్య)

గుండంకట్టకు ఆక్రమణల గండం

పట్టణ నడిబొడ్డున్న ఉన్న గుండంకట్ట చెరువు ఆక్రమణలు నిత్యకృత్యమయ్యాయి. ఐప్టారోలిన ఆక్రమించుకోవడంతో గతంలో చెరువులో ఉన్న గుండంకట్ట ప్రస్తుతం కుంచించుకుపోయి కుంటలా తయారైంది. అయినా, ఆక్రమార్కులు వదలకుండా యథేచ్ఛగా ఆక్రమణలు కొనసాగిస్తున్నారు. అధికారులు సైతం చోద్యం చూస్తుండటంపై భారీగా విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై మున్సిపల్ కమిషనర్ కె.అనూష మాట్లాడుతూ ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. -స్టూన్‌టుడే, కందుకూరు పట్టణం

కనిగిరి రిజర్వాయర్ ఆధునికీకరించండి

నెల్లూరు (గ్రామీణం), బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు, స్టూన్‌టుడే: కనిగిరి రిజర్వాయర్‌ను ఆధునికీకరించాలని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. ఎంపీ మాట్లాడుతూ కనిగిరి రిజర్వాయర్ వద్ద చేపట్టబోతున్న వివిధ పనులపై చర్చించారు. మంత్రి సానుకూలంగా స్పందించి సవ్యమైన పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకూరు పేట మండలం నరసాపురానికి చెందిన మధు కుమారుడు హర్షిత్(9) కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు. ఎంపీ వేమిరెడ్డి స్పందించి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.10 లక్షల చెక్కును విజయవాడలోని ఆయన నివాసంలో బాధిత కుటుంబీకులకు అందించారు.

మంత్రి రామానాయుడితో మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నిత్య విద్యార్థిని విజయం

63 ఏళ్ల వయసులోనూ పీజీ కోర్సులు

స్టూన్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

ఓ విశ్రాంత ఉపాధ్యాయిని నిత్య విద్యార్థినిగా ఉన్నారు. 63ఏళ్ల వయసులోనూ చదువన్నా ఆసక్తితో ఇప్పటికీ అయిదు డిగ్రీలు, నాలుగు పీజీ కోర్సులు పూర్తిచేసి.. పదో కోర్సుకు సిద్ధం అవుతున్నారు.. ఆమే నెల్లూరుకు చెందిన పొద విజయమ్మ.

ఉపాధ్యాయినిగా.. నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ కూడలికి సమీపంలో నివాసం ఉంటున్న విజయమ్మ.. పాఠశాలలో ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తూ.. పదవీ విరమణ చేశారు. ఆమె భర్త సాంబశివరావు కూడా విశ్రాంత ఉపాధ్యాయులే. పల్లిపాడులో ఉన్న గాంధీ ఆశ్రమం వద్ద పాఠశాల నడిపే విధానం, మహాత్ములనిలా ఆదర్శాలు ఆమె స్ఫూర్తిగా తీసుకున్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్య అందించి ఆదర్శ ఉపాధ్యాయులిగా పేరు తెచ్చుకున్నారు.

ఉద్యోగం.. చదువు

ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ.. మరోవైపు చదువుతున్నారు. ఉద్యోగ విరమణ తరువాత కూడా నిత్య విద్యార్థిగా ఉన్నారు. ఇప్పటికీ ఆమె తెలుగు, ఆంగ్లంలో బీఎ, బీకాం, డిగ్రీకి సమానమైన మెథడాలజీ కోర్సులు, బీఎడ్‌లో తెలుగు చేరుగు, సోషల్ చేరుగు కోర్సులు పూర్తి చేశారు. ఇవి కాక ఎంఎ తెలుగు, ఎంఎ సోషియాలజీ, ఎంఈడీ, బీఎల్ ఇలా నాలుగు కోర్సులు పూర్తి చేసి.. పీజీ సైకాలజీ చేస్తున్నారు. ఉద్యోగం చేస్తూ 8 డిగ్రీ, పీజీ కోర్సులు చేయగా.. విరమణ తరువాత ఒక పీజీ కోర్సు పూర్తిచేశారు. ప్రస్తుతం మరో పీజీ కోర్సు సైకాలజీ చేస్తూ చూస్తూగా నిలిచారు.

సేవలు ఇలా.. సింహపురి దేహ సమర్పణ సంస్థను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారు. మృతి చెందిన వారి కుటుంబీకులతో మాట్లాడి ఇష్టం దేహాలను, దానాపు అయిదురిని నేత్రాలను ప్రభుత్వ వైద్యశాలలకు దానం ఇప్పించారు. జీవనకే పరిమితం కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల వల్ల జరిగే అనర్థాలపై 42 పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ గోదుపత్రికలు సొంత నిధులతో రూపొందించారు.

మంచి ఆలోచనలతో ముందుకెళ్లాలి

విజయమ్మ, విశ్రాంత ఉపాధ్యాయురాలు

అందరూ ఆదరణీయమైన ఆలోచనలు చేయాలి. వయసుతో సంబంధం లేకుండా ప్రజాశ్రేయతో జీవితాన్ని మలుచుకుంటూ ఆదర్శంగా ఉండేందుకు ప్రయత్నించాలి. సేవా కార్యక్రమాలు చేస్తూ రేపటి తరానికి మనం మార్గదర్శకులుగా నిలవాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉండాలని తలచి ఇప్పటికీ డిగ్రీ, పీజీ కోర్సులు చేస్తున్నట్లు తెలిపారు.

సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి

ముత్రపాడు, స్టూన్‌టుడే : రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను వాడాలని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి అన్నారు. మంగళవారం ఇర్రపాలు, చిలకపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ నత్రజని యూరియాను ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగిస్తే మొక్కల పెరుగుదల బాగుంటుందని సూచించారు. పలువురు వ్యవసాయ పనిముట్లు కావాలని అడగ్గా, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని మంజూరైన వెంటనే రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఏడీఏ శేషగిరి, మండల వ్యవసాయాధికారి రామ్మోహన్, విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, వీఏఏలు రుక్మిణి, లక్ష్మీదేవి, లక్ష్మి లహరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేడీఏ సత్యవాణి

డీఆర్‌యూసీసీ సభ్యులుగా సలీమ్

నెల్లూరు(రైల్వేస్టేషన్), స్టూన్‌టుడే: దక్షిణమధ్యరైల్వే డీఆర్‌యూసీసీ(డివిజినల్ రైల్వే యూజర్ కన్సల్టేటివ్ కమిటీ) సభ్యుడిగా జిల్లాకు చెందిన షేక్ సలీమ్‌ను నియమిస్తూ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ వి. రాంబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన నూర్‌బాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. సభ్యుడిగా నియమించడంలో సహకారం అందించిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రయాణికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

బీద మస్తాన్‌రావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సలీమ్

ఎస్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

వెంకటాచలం, స్టూన్‌టుడే: బీఎస్‌యూ ఎస్ఎస్ఎస్ సేవలు అభినందనీయమని ఉపకులపతి ఆచార్య విజయ భాస్కరరావు కొనియాడారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా బీఎస్‌యూ ఎస్ఎస్ఎస్‌కు చెందిన అయిదుగురు ప్రోగ్రాం అధికారులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అవార్డులు అందుకున్న ఆచార్య ఉదయ్‌శంకర్, సుబ్బారెడ్డి, అంకయ్య, సునీల్ కుమార్, భారతీయను వీసీతో పాటు రిజిస్ట్రార్ ప్రత్యేకంగా అభినందించారు. ● బీఎస్‌యూలో రెండు రోజుల పాటు జరిగిన విశ్వవిద్యాలయ అంతర కళాశాలల క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో వీసీ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడాకారులు అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొని రాణించి విశ్వవిద్యాలయానికి పేరు తీసుకురావాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సునీత, ప్రిన్సిపల్ విజయ, క్రీడా బోర్డు కార్యదర్శి వెంకటరాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వీసీ విజయభాస్కర్ రావు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

వెంకటాచలం, స్టూన్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్టీసీ అధ్యర్థంలో డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఈడీ వెంకటేశ్వరరావు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వెంకటాచలంలోని ఆర్టీసీ జోనల్ శిక్షణ కళాశాలలో డ్రైవర్లకు మంగళవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈడీ మాట్లాడుతూ నెల రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణలో సురక్షితంగా వాహనాలు నడిపే విధానంతో పాటు, ప్రయాణికులతో ఎలా వ్యవహరించాలన్న అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ సుబ్బారావు, ప్రిన్సిపాళ్లకు పూర్ణచంద్రరావు, వైద్యులు తరుణ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వరరావు

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

నెల్లూరు(నేర విభాగం), స్టూన్‌టుడే: రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చేబాయపాలెం రైల్వే గేటు సమీపంలో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న నెల్లూరు రైల్వే ఎస్సై జి.మాలకొండయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. మృతుడు 30 నుంచి 35 ఏళ్లలోపు వయసు కలిగి ఉండి.. నలుపు రంగు ఫుల్ హ్యాండ్స్, టీ షర్ట్, ప్యాంటు ధరించి ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కల్తీ చేస్తే కేసులే

'స్టూన్‌టుడే'తో ఆహార కల్తీ నియంత్రణశాఖ సహాయ అధికారి వెంకటేశ్వరరావు

స్టూన్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

'ఆహారం కల్తీచేస్తే సాధారణ కేసులు నమోదు చేసి వదిలేస్తారనుకుంటే పొరపాటే.. చట్టం దీన్ని హత్యతో సమానంగా భావిస్తోంది. ప్రజారోగ్యానికి చట్టబద్ధే పెద్ద పీట వేశారు. తప్పు చేసి కఠినశిక్ష తప్పదు' అని ఆహార కల్తీ నియంత్రణశాఖ సహాయ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. కల్తీ ఆహార పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను మంగళవారం 'స్టూన్‌టుడే' ముఖాముఖిలో వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే...

రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు తప్పనిసరి

జిల్లాలో ఆహారానికి సంబంధించిన వ్యాపార లైసెన్సులు 700కు పైగా.. రిజిస్ట్రేషన్లు రెండు వేలకు పైగా ఉన్నాయి. ఎప్పటికప్పుడు రెన్యువల్ అవుతున్నాయి. ఏడాదికి రూ.12లక్షల లోపు వ్యాపారం చేసే వారందరూ రిజిస్ట్రేషన్లు, ఆపైన లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలి. రోడ్డు పక్కన టీ, టిఫిన్ తదితరాలను విక్రయించే చిన్న చిన్న దుకాణదారుల వద్ద అనుమతి పత్రాలు ఉండవు. నిబంధనలు -లేదంటేపోతే చర్యలు తీసుకుంటున్నాం. హోటళ్లు, రెస్టారెంట్లపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటివరకు వాటిపై 16 కేసుల వరకు నమోదు చేశారు. హోటళ్లలో మాంసాహారానికి రంగులు అద్దడం నేరం. అలాంటివి ఆరోగ్యానికి హానికరం. అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

నీటిశుద్ధి ప్లాంట్లపై 30 కేసులు.. జిల్లాలో నిబంధనలు పాటించని నీటిశుద్ధి కేంద్రాలపై కేసులు నమోదు చేస్తున్నాం. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి నీటిశుద్ధి కేంద్రాలపై దాడులు చేసి.. 30శాతానికి పైగా కేసులు నమోదు చేశాం. బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ (బీఐస్)ను అనుమతి తీసుకుని మమ్మల్ని సంప్రదిస్తే యూనిట్లు ఎలా ప్రారంభించాలో అవగాహన కల్పిస్తాం.

శిక్షలు ఇలా..

అనుమతులు లేకుండా నీటిశుద్ధి కేంద్రాలు నడిపితే అయిదేళ్లు, ఆహారం కల్తీ చేస్తే ఆరు నెలల నుంచి ఆరేళ్లపాటు జైలు, ఒక్కోసారి శిక్షలతో పాటు జరిమానా విధిస్తాం. పలు పాంట్లలో నమూనాలను సేకరించాం. సత్రమంగా లేదని తేలితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. అలాంటి కేంద్రాలపై వరుసగా దాడులు చేస్తున్నాం. జైసీ, గుట్కాలకు సంబంధించిన కేసులు కూడా విచారణ దశలో ఉన్నాయి. జేసీ న్యాయస్థానంలో 50 కేసులకు పైగా పరిష్కరించాం. మరో 16 కేసులు విచారణ దశలో ఉన్నాయి.



తనిఖీలు చేస్తున్న ఆహార కల్తీ నియంత్రణశాఖ అధికారులు

ఎలా సంప్రదించాలంటే..

నాణ్యతా ప్రమాణాలు పాటించని, ఆహారం, నిత్యావసర సరకులు, పరిసరాల పరిశుభ్రతా లేని వ్యాపార సముదాయాలపై ఫిర్యాదులు చేయొచ్చు. అలాంటి వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతాం. సిస్సీ ఎదురు చంద్రమోహనరావు అయిదో వీధిలోని మా కార్యాలయానికి నేరుగా వచ్చి సమస్యలు తెలపొచ్చు.

ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమావేశం నేడు

నెల్లూరు(విద్య): ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు కలెక్టరు కార్యాలయంలో జరుగుతుందని ఆర్ఐవో ఎ. శ్రీనివాసులు ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి పోలీసు, మున్సిపల్, కార్పొరేషన్, విద్య, వైద్య, విద్యుత్తు, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు జేసీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం ఉంటుందని అందరూ హాజరు కావాలన్నారు.

నమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర:	రూ.7,754
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.62,032
వెండి గ్రాము :	రూ.95.50

వెంకాబ్ కోల్డ్ ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	105
రిటైల్	127
లేయర్	88
బ్రాయిలర్(కి)	184
బ్రాయిలర్(కి) స్కిన్‌లెస్	210
లేయర్ మాంసం	150
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	126
లేయర్	85
బ్రాయిలర్(కి)	224
బ్రాయిలర్(కి) స్కిన్‌లెస్	248
లేయర్ మాంసం	145

తెల్లరాయి తరలిస్తున్న లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

సైదాపురం, స్టూన్‌టుడే: సైదాపురం ప్రాంతం నుంచి అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న లారీ డ్రైవర్‌పై మంగళవారం కేసునమోదు చేసినట్లు ఎస్సై కాంతికుమార్ తెలిపారు. ఈనెల 24న ఎలాంటి అనుమతులేకుండా తెల్లరాయి తరలిస్తుండగా లారీని స్వాధీనం చేసుకొని మైనింగ్‌శాఖకు అప్గగించామన్నారు. వారి సూచనల మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



నిద్ర మత్తులో అదుపు తప్పి..

మనుబోలు, స్టూన్‌టుడే: కంట్రోల్ లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని వంతెన మధ్యలోకి దూసుకెళ్లిన ఘటన కొండూరుసత్రం సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. గూడూరు నుంచి నెల్లూరు వైపు వెళుతుండగా కంట్రోల్ డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో డివైడర్‌ను ఢీకొని రెండు వంతెనల మధ్యలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

1న శ్రీ గణపతి సచ్చిదానందస్వామి నెల్లూరు రాక

నెల్లూరు(సాంస్కృతికం), స్టూన్‌టుడే: మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, దత్తపీఠ ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థస్వామితో కలిసి చేస్తున్న దత్త క్షేత్రయాత్రలో భాగంగా ఫిబ్రవరి 1న నెల్లూరుకు వస్తున్నారని శ్రీ గణపతి సచ్చిదానంద శ్రీ కృష్ణజ్ఞాన బోధ సభా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ తెలిపారు. కొండాయపాళెం గేట్ సుజాతమ్మ కాలనీలోని శ్రీకృష్ణ మందిరంలో ఆయన మందిర ట్రస్టీలు మస్తా నోర్డెడ్, డి.పద్మిరత్నంతో కలిసి స్వామివారి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల వివరాలు ఆహ్వాన పత్రికలను మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 4వ తేదీ రథసప్తమి వరకు నెల్లూరులోని ఆష్టలక్ష్మి మందిరంలో జరిగే పలు కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు పాసులున్న భక్తులనే అనుమతిస్తామని.. మందిర కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పాడికి దన్నుగా.. గతంకంటే మిన్నగా!

స్టూన్‌టుడే, మర్రిపాడు, బుచ్చి

జిల్లాలో వ్యవసాయం తరువాత ఎక్కువ మందికి పాడి పరిశ్రమ జీవనోపాధి కల్పిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పశుసంపద, పాడి రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉచితంగా గ్రాసం పెంపకానికి ఉపాధి నిధులు సమకూర్చగా పశువులు, జీవాలకు గోకులం షెడ్డు మంజూరు చేశారు. తాజాగా పాడికి మేలు చేసేలా జిల్లా వ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 20 నుంచి 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద పశువులకు నట్టల నివారణ మందులను ప్రభుత్వం సరఫరా చేసింది. పశు సంపద, జీవాలలో 80 శాతం మేర మందులను సరఫరా చేయనున్నారు. 7.04 లక్షల పశువులు, 14.81 లక్షల మేకలు, గొర్రెలకు కలిపి మొత్తం రూ.1.39 కోట్ల విలువ చేసే మందులను ఆయా కేంద్రాలకు చేరవేశారు. ప్రధానంగా పశువులు, దూడలు, నన్నజీవాలకు నట్టల నివారణ మందు ఉచితంగా తాపిస్తారు. పాడిపోషకులకు శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులు, పశుసంజ్ఞానపై నిపుణులతో అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నారు.

పశు వైద్య శిబిరంలో పాల్గొన్న జిల్లా జేడీ రమేశ్ నాయక్, పాడి రైతులు

● **పశుగ్రాసానికి నిధులు :** బహువార్షిక పశుగ్రాసాల సాగుకు సన్న, చిన్నరకం రైతులకు ఉపాధిహామీ పథకం నిధులు వందశాతం రాయితీ ప్రకటించింది. పది సెంట్ల నుంచి అర ఎకరా వరకు సాగు చేసుకోవచ్చు. అర ఎకరాకు రూ.65,991, 40 సెంట్లకు రూ. 52,788, 30 సెంట్లకు రూ. 39,590, 20 సెంట్లకు రూ. 26,389, 10 సెంట్లకు 13,198 మూడేళ్ల పాటు విదేశాల నాలీగా అందజేస్తారు. దరఖాస్తుతో పాటు భూమి 1బి, బ్యాంకు ఖాతా, ఆధార్, జాబ్‌కార్డు, రేషన్ కార్డు నమూనా ప్రతులిస్తే సరిపోతుంది.

● **పశు బీమా :** ఒక కుటుంబానికి ఏడాదికి ఆయిదు పశువులకు, 50 జీవాలకు, 50 పందులకు బీమా వర్తిస్తుంది. మిశ్రమ దాణా 60, పశుగ్రాసి విత్తనాలు 75 శాతం రాయితీపై సరఫరా చేస్తున్నారు. పశువుల పెంపకానికి అయ్యే ఖర్చులకు 7 శాతం వడ్డీపై రూ.1.60 లక్షల రుణం పొందేలా పశు కిసాన్ కార్డులు జారీ చేస్తున్నారు.

● **గోకులాలు :** మూగజీవాలకు గూడు ఉండాలని గోకులాల నిర్మాణాలను పెద్దఎత్తున చేపడుతోంది. జిల్లాలో 1136 గోకులాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. వర్షం, ఎండ సమయాల్లో పశువులకు రక్షణ ఉంటుంది. పాల దిగుబడి పెరిగి రైతు ఆదాయం వృద్ధి చెందుతుందని అధికారులు చెబుతున్నారు.

● **పరిహారం చెల్లింపు :** గత ప్రభుత్వం వైఎస్సార్ పశు సప్త పరిహార పథకం పేరుతో పాడి బీమాను అమలు చేసినా రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత నెల్లూరే సమస్యను పరిష్కరించింది. జిల్లాలో 2500 మందికి చెందిన 3898 పశువులు, జీవాలకు అందాల్సిన పరిహారం బకాయిలు రూ.8.64 కోట్లు చెదురుల చేసింది. రైతుల ఖాతాలకే నేరుగా నగదు జమచేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బహుమార్షక పశు వైద్యశాలలు	ప్రాంతీయ పశు వైద్యశాలలు	పరిపక్షిత కేంద్రాలు	గ్రామీణ వైద్య కేంద్రాలు	రైతు సేవా కేంద్రాలు
01	19	89	61	394

LIC HFL
LIC HOUSING FINANCE LTD
Will you be your own home

ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నెల్లూరు ఏరియా ఆఫీస్: డి.నెం. 15-284, MSR ఎన్‌క్లేవ్, ఫస్ట్ ఫ్లోర్, బృందావనం, నెల్లూరు-524001, ఫోన్ నెం: 0861-2303753, 2349480

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారు యెక్కడ అధికారిక అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకదారులను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నందు చెప్పబడిన నిబంధనల మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిసి చదవబడిన సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు వారి చిరునామాలకు కలిగిన చిరునామాలకు పోస్టు ద్వారా పంపబడిన డిమాండ్ నోటీసు జారీ చేయబడినప్పటికీ, వారు ఆ నోటీసులో పేర్కొనబడిన మొత్తం చెల్లించనందున, ఈ క్రింద వివరించిన ఆస్తులను సంకేతపరచడమైనది, ఈ క్రింద వివరించిన ఆస్తులను ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా, ఈ క్రింద పేర్కొనిన ఆస్తులను "అమ్మకం ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అలాగే" ప్రాతిపదికన మరియు "నెల్లూరు ఏరియా ఆఫీస్ వద్ద ఉన్నదో అలాగే" మరియు "ఎటువంటి ఆధారం లేకుండా" అనే షరతులతో ఇ-వేలం ద్వారా విక్రయం చేయడం జరుగుతుంది. ఇ-వేలం ప్రకటన ద్వారా ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) మరిన్ని వివరములకు కేసు ఉదయిన సంప్రదించండి: 9440139593.

లోన్ నెం./ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	డిపాజిట్ మొత్తం (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (డిపాజిట్ జరిపే చోటులతో)
711100007264 శ్రీ నవుబాలు వెంకట కార్తీక్ (ఋణగ్రహీత) నెల్లూరు ఏరియా ఆఫీస్, సంప్రదించవలసిన నెం. 9441272136 & 8686123959	తేదీ: 29.10.2021 ఇష్టి నెం. 12445/2021 రాష్ట్రమెట్రో ప్రాపర్టీ & హౌస్ ఫైనాన్సియర్స్ లిమిటెడ్ తరఫున శ్రీ హెచ్ సుధీర్ నెల్లూరు, నెల్లూరు మెట్రోపాలిటన్ రీజియన్ లోని, పెట్టుబడి ఏరియా వద్ద సేమీ బోర్డ్ నెం. 990, మెట్రోపాలిటన్ వార్డు నెం. 26-1, డిక్లరేషన్ నంబర్ వద్ద రోడ్స్ నెం. 16/1, 16/2, 16/4లలో 105 చదరపు రోడ్డు పొడవు సుమారుగా 90.30 మీటర్లు వెడల్పుతో కలిగిన (బోర్డ్ నెం. 26-3-999/1) లేఅవుట్ నెం. 1031075473 గల ప్లాట్ నెం. 4లో ఆరవ గ్రౌండ్ ఫ్లోర్ మరియు పైకి కూర్చుంటే పీఠభాగ యాజమాన్య సహితంగా ఉన్న ఇంటి నెం. 14 బంజారా మదరసా హోమంతకి చెందిన స్థలం, పడమట రోడ్డు, ఉత్తరం రోడ్డు.	రూ. 40,50,000/-	రూ. 4,05,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: AXIS BANK CENTRALIZED COLLECTION HUB Account Number: HFLESEVWNE07264, IFSC CODE: UTIB0CCH274, Property Id: SEVWNE07264

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి యొక్క తేదీ & సమయం	07.02.2025 ఉ॥ 10.00 గంటల నుండి సా. 05.00 గంటల మధ్యన
బిందరక్/సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	04.03.2025 సా